నీటి సరఫరాపై అవగాహన ఉండాలి

జహీరాబాద్, అక్టోబర్ 23: తాగునీటి సరఫరాపై క్షేత్రస్థాయిలో మిషన్ భగీరథ గ్రామ నీటి సహాయకులకు పూర్తి అవగాహన ఉండాలని జహీరాబాద్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సాబేర్‌హుస్సేన్ అన్నారు. బుధవారం జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లోని సమావేశ మందిరాల్లో నిర్వహిస్తున్న శిక్షణ తరగుతులు బుధవారానికి మూడోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నీటిని సకాలంలో, సక్రమంగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందించడంలో నీటి సహాయకుల పాత్ర కీలకమైందన్నారు. శిక్షణ తరగతుల్లో యంత్రాలు, మోటర్లు, చేతి పంపులు, వాటిని ఎలా ఉపయోగించాలి, ఏదైనా సమస్య వస్తే ఎలా పరిష్కరించాలనే వాటిపై సంబంధిత అధికారులు, శిక్షకులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు రాజశేఖర్, మహేందర్‌రెడ్డి, ఆర్‌గబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఏఈలు పాల్గొన్నారు.

వీధికుక్కల దాడిలో గొర్రెలు మృతి

గుమ్మడిదల, అక్టోబర్ 23: మండల కేంద్రమైన గుమ్మడిదలలో గొర్రెలే జీవనాధారంగా బతుకుతున్న తూపతి కృష్ణకు చెందిన 12 గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందాయి. మంగళవారం రాత్రి పాకలో ఉంచిన గొర్రెలపై వీధి కుక్కలు దాడి చేసి చంపేశాయి. ఉదయం చూడగా గొర్రెలు మృతిచెంది కనిపించడంతో బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపించారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని ఓదార్చి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. మండల పశు సంవర్ధకశాఖ వైద్యురాలు అరుణ మృతి చెందిన గొర్రెలను పోస్ట్‌మార్టం నిర్వహించిన అనంతరం నివేదికను జిల్లా అధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు సంజీవరెడ్డి, ఆంజనేయులు, వెంకట్‌రాంరెడ్డి ఉన్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

పటాన్‌చెరు, అక్టోబర్ 23: డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ పుష్పన్‌కుమార్ అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం నందిగామలోని రిసోనెన్స్ జూనియర్ కళాశాలలో డ్రగ్స్, గంజాయిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జీవితంలో ఎప్పుడూ డ్రగ్స్ వినియోగించమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ యువత చక్కగా చదివి జీవితంలో సెటిల్ కావాలన్నారు. దానికి మంచి లక్ష్యం పెట్టుకొని చదవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు. డ్రగ్స్‌పై నార్కొటిక్ విభాగం, పోలీసు విభాగం ఉక్కుపాదం మోపాయన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ ఆనవాళ్లు ఉంటే సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీడీఎల్ సీఐ స్వామిగౌడ్, నార్కోటిక్స్ విభాగం సీఐ రాము నాయక్, అధ్యాపకులు ఉన్నారు.

బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ

జిన్నారం, అక్టోబర్ 23: ఖాజీపల్లి పంచాయతీ పరిధిలోని జీఎంఆర్ కాలనీలో బస్టాండ్ నిర్మాణానికి ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది దండే రమాకాంత్ బుధవారం భూమిపూజ చేశారు. కాలనీ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. మూడు, నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కాలనీ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కాలనీలోకి వచ్చేందుకు ప్రధాన రోడ్డు సరిగా లేకపోవడంతో సొంత ఖర్చుతో దానిని బాగు చేస్తున్నామని చెప్పారు.

ఆటల్లో గెలుపోటములు సహజం

రాయికోడ్, అక్టోబర్ 23: క్రీడాకారులకు గెలుపోటములు సహజమని, యువత క్రీడాస్ఫూర్తితో పోటీపడాలని రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయికోడ్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఆయన సొంత డబ్బులతో మొదటి బహుమతి రూ.44 వేలు అందజేశారు. రెండో బహుమతి రూ.33 వేలు, నిర్వహణ ఖర్చులను కాంగ్రెస్ మండల నాయకుడు రాజు గౌడ్ రూ.25 వేలు, వరం వైస్ చైర్మన్ తుకారం రూ.25 వేలు ఇచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు మక్స్‌దమియా తదితరులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

జూమ్ మీటింగ్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 23: అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం సర్వే చేపడుతున్నదన్నారు. ఈ నెల 30వ తేదీన ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, శాసన సభ్యులు కలెక్టరేట్‌లోని కార్యక్రమంలో పాల్గొనేవిధంగా సమాచారం అందించి, ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాకు చెందిన వివిధ సామాజిక వర్గాల వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మట్‌ను సమగ్రంగా పూరించి ఐదు సెట్లను కలెక్టరేట్‌లో ఈ నెల 30వ తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. దరఖాస్తులను బీసీ కమిషన్‌కు అందజేయాలన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో బీసీ సంక్షేమ అధికారి జగదీష్ పాల్గొన్నారు.

లైన్‌మెన్ మృతిపై ఎమ్మెల్యే సంతాపం

జహీరాబాద్, అక్టోబర్ 23: జహీరాబాద్ మండలంలోని హుగ్గెలి గ్రామానికి చెందిన లైన్‌మెన్ నవీన్‌యాదవ్ కరెంట్ షాక్‌తో మృతిచెందడం పట్ల జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఝరాసంగం మండలంలోని చిల్కేపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదశాత్తు కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, మాజీ ఎంపీటీసీ రాములు, నాయకులు భీమ్‌రావు, దత్తరెడ్డి, శంకర్ ఉన్నారు.

లైన్‌మెన్ నవీన్ యాదవ్‌కు పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

రోడ్డుపై ట్రాక్టర్ల పార్కింగ్‌కు చెక్


ట్రాక్టర్లను తొలగించేస్తున్న ఇన్‌స్పెక్టర్ జగన్నాథ్, ఎస్సై శశికాంత్‌రెడ్డి

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

రామచంద్రాపురం, అక్టోబర్ 23: రోడ్డుకు ఇరువైపులా ట్రాక్టర్లు పార్కింగ్ చేయకుండా ఆర్సీపురం పోలీసులు చర్యలు చేపట్టారు. ఇటీవల 'ప్రాణాల మీదికి తెస్తున్న పార్కింగ్' అనే శీర్షికతో నమస్తే తెలంగాణ ప్రచురించింది. దీనికి స్పందించిన పోలీసులు పార్కింగ్ చేస్తున్న ఆయా ట్రాక్టర్ల యజమానులతో మాట్లాడితే తమకు పార్కింగ్ చేసుకోవడానికి స్థలం లేకపోవడంతోనే రోడ్డుపై పెట్టుకుంటున్నామని, తమకు స్థలం చూపిస్తే అక్కడే పార్కింగ్ చేసుకుంటామని ట్రాక్టర్ల యజమానులు పోలీసులకు తెలిపారు. రోడ్డుపై పార్కింగ్‌తో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పోలీసులు హెచ్చరించినా రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండడంతో ఇన్‌స్పెక్టర్ జగన్నాథ్, ఎస్సై శశికాంత్‌రెడ్డి సిబ్బందితో వచ్చి ట్రాక్టర్ల యజమానులను పిలిచి హెచ్చరించారు. ట్రాక్టర్లను తొలిగించి రోడ్డుని క్లియర్ చేశారు. ఇకమీదట రోడ్డుపై రాత్రివేళల్లో ట్రాక్టర్లు, లేదా ఎలాంటి వాహనాలను పార్కింగ్ చేసినా వాటిని సీజ్ చేసి యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

టాపర్స్‌కు నగదు ప్రోత్సాహకాలు

జిన్నారం, అక్టోబర్ 23: మండలంలోని శివనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2023–24 సంవత్సరం పదో తరగతి టాపర్స్‌కు జీఎస్‌కే యువసేన ఆధ్వర్యంలో రాళ్లకత్వ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు సాయికుమార్‌గౌడ్ నగదు ప్రోత్సాహకాలు అందించారు. పదో తరగతిలో మొదటి ర్యాంకర్‌గా నిలిచిన వైష్ణవికి రూ.5 వేలు, రెండో ర్యాంకర్ గణేశ్‌కు రూ.3వేలు, మూడో ర్యాంకర్‌గా నిలిచిన మానసకు రూ.2 వేలు నగదు బహుమతులను బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.


ప్రోత్సాహకాలు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు సాయికుమార్‌గౌడ్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

జహీరాబాద్, అక్టోబర్ 23: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జహీరాబాద్ డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే ఎంతటివారైనా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. పరస్పరం అన్ని మతాలను, సామాజిక వర్గాలను గౌరవిస్తూ పౌరులందరూ మసలుకోవాలని సూచించారు. సమావేశంలో జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం పాల్గొన్నారు.

కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

బొల్లారం, అక్టోబర్ 23: కార్మికులకు అండగా ఉంటామని రాష్ట్ర కార్మిక నాయకుడు వరప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని రాంపెక్స్ పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాన్ని కుదిర్చారు. ఈ మేరకు పరిశ్రమ యాజమాన్యంతో కలిసి కార్మిక శాఖ అధికారి రవీందర్ సమక్షంలో కార్మికులకు వేతన ఒప్పంద పత్రాలను స్వయంగా అందజేశారు. అనంతరం వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్మికులు కాలి రాజు, సంపత్, కొండల్ రెడ్డి ప్రసాద్ జితేందర్ సింగ్ శ్రీనివాసులు, సుంకన్న, వెంకటేశ్, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు దౌల్తాబాద్ పీహెచ్‌సీ ప్రారంభం

హత్నూర, అక్టోబర్ 23: హత్నూర మండలం దౌల్తాబాద్‌లో రూ.కోటీ 56 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని గురువారం వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి తెలిపారు. దౌల్తాబాద్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసి భవనం నిర్మించగా నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

బొల్లారం, అక్టోబర్ 23: బొల్లారం మున్సిపల్ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వీధి కుక్కల సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది 3, 4, 15, 16 వార్డుల్లో వీధి కుక్కలను పట్టుకొని వాహనంలో ఏబీసీ సెంటర్‌కు తరలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సంతోష, లక్ష్మిరెడ్డి, సాయి కిరణ్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తాగు నీటిపై దృష్టి పెట్టాలి

రాయికోడ్, అక్టోబర్ 23: గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని మండల పంచాయతీ అధికారి అంజలీదేవి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యాదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడారు. క్షేత్రస్థాయిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో మిషన్ భగీరథ పథకం ఏఈ తహ ఉన్నారు.

అధ్యాపకుల కృషితోనే కళాశాల అభివృద్ధి

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 23: అధ్యాపకుల కృషితో కళాశాల అభివృద్ధి ఆధారపడి ఉన్నదని తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ అన్నారు. క్రీస్ప సహకారంతో బుధవారం తారా కళాశాలలో ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులకు సంస్థాగత అభివృద్ధి ప్రణాళికను తయారు చేయడంలో నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ మల్లిక, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ఎమ్మెస్ ఇండస్ట్రీ ఎదుట మహిళా కార్మికుల నిరసన

ఎమ్మెస్ ఇండస్ట్రీస్ ఎదుట నిరసన తెలుపుతున్న మహిళా కార్మికులు

పుల్కల్, అక్టోబర్ 23: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలంటూ బుధవారం మండల పరిధిలోని ఇటిక్యాల ఎమ్మెస్ ఇండస్ట్రీ ఎదుట మహిళా కార్మికులు ఆందోళన చేపట్టారు. తొమ్మిదేండ్లుగా తమతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ధర్నాలు, నిరసనలు చేస్తే కంపెనీలోకి రానివ్వం అంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. దసరా, దీపావళి బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు గిఫ్టులు ఇస్తామంటున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం, కంపెనీలో సరైన సౌకర్యాలు కల్పిస్తూ దసరా, దీపావళి బోనస్ చెల్లిస్తేనే పనులకు హాజరవుతామని భీష్మించుకు కూర్చున్నారు. కంపెనీలో కార్మికుల కోసం అంబులెన్స్ సౌకర్యం ఉందా అని అక్కడికి వచ్చిన విలేకరులు అడిగిన ప్రశ్నకు కాంట్రాక్ట్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ గౌడ్ అంబులెన్స్‌తో పనేముంది. ఇప్పటివరకు కంపెనీలో అలాంటి ప్రమాదాలు జరగలేదని వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ప్రమాదం జరిగితే తప్ప అంబులెన్స్ ఏర్పాటు చేయరా అంటు కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ బోనస్ ఇస్తుందని చెప్పలేదని, పని దొంగలే ఇలా మాట్లాడతారని, కావాలనే నిరసనకు దిగారని ఎమ్మెస్ ఇండస్ట్రీస్ మేనేజర్ కిరణ్ విలేకరులతో చెప్పారు. 300 మందికి పైగా విధులు నిర్వర్తిస్తున్న కంపెనీలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి కదా అన్న విలేకరుల ప్రశ్నకు సమాధానం ఇవ్వక దాటవేత ధోరణి అవలంబించారు. మహిళా కార్మికుల ధర్నాకు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మద్దతు ప్రకటించారు.

పోలీస్ అమరుడికి నివాళి

కోహీర్, అక్టోబర్ 23: మండలంలోని గురుజువాడ గ్రామానికి చెందిన పోలీస్ అమరుడు జంగంగారి సురేశ్ చిత్రపటానికి డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, ఎస్సై గోపతి సతీశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గురుజువాడలో దివంగత కానిస్టేబుల్ సురేశ్ ఇంటికి వెళ్లి సానుభూతి తెలిపారు. అనంతరం అతడి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందించారు. జంగంగారి సురేశ్ నారాయణఖేడ్‌లోని కంగ్టి పోలీస్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ మార్చి 2010 లో స్మగ్లర్ల చేతిలో హత్యకు గురయ్యాడు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

సంగారెడ్డి, అక్టోబర్ 23: సంగారెడ్డి మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయ ముట్టడికి భారీగా తరలిరావాలని కోరారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మాట్లాడుతూ మున్సిపాల్టీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు రూ.25 లక్షల బీమా చెల్లించాలన్నారు. రాత్రి పూట పని చేసే కార్మికులకు ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాల్లో జమచేయని మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించాలి

కంగ్టి, అక్టోబర్ 23: చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించాలని జిల్లా పోషణ అభియాన్ సమన్వయకర్త నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం కంగ్టి మండలం దెగుల్‌వాడి గ్రామంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లల కోసం బాలామృతం, కోడిగుడ్లను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ విశాల్, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, ఇందుమతి ఉన్నారు.

కళాశాలలో పిచ్చి మొక్కల తొలిగింపు

కోహీర్, అక్టోబర్23: కోహీర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను బీఆర్‌ఎస్ నాయకులు యంత్రాల సహాయంతో తొలిగించారు. పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు వస్తున్నాయని కళాశాల విద్యార్థులు తమ సమస్యను బీఆర్‌ఎస్ నాయకులు కలీం, వాజిద్, తదితరుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన నాయకులు జేసీబీ సహాయంతో ఆవరణను శుభ్రం చేయించారు.

అపూర్వ సమ్మేళనం


గుమ్మడిదల, అక్టోబర్ 23: ఆత్మీయ సమ్మేళనంలో బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998–99 పదో తరగతి విద్యార్థులు

తరగతి గదుల నిర్మాణానికి ఆర్థికసాయం

సంగారెడ్డి, అక్టోబరు 23: ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.75లక్షలు ఆర్థిక సాయం అందజేసి ఉదారతను చాటుకున్నారని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్‌పేట పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణానికి వన్ స్కూల్ అట్ ఏ టైమ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ వినతితో ప్రమతి సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్థికసాయంతో నాలుగు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ప్రమతి లిమిటెడ్ సీఈవో విజయ్ పుల్లూరు, మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యుడు వెంకటేశం, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

తెల్లాపూర్‌లో ఎల్ఆర్ఎస్ పరిష్కార వేదిక

రామచంద్రాపురం, అక్టోబర్ 23: తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ కోసం పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ క్రాంతి ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మున్సిపాలిటీ లో మొత్తం 4,181 దరఖాస్తులు రాగా అందులో 3018 దరఖాస్తులు విజిబిలిటీ ఉండగా, మరో 2055 దరఖాస్తులు ప్రాసెస్‌లో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు వెయ్యి దరఖాస్తులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. మంగళ, బుధవారం మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు ఎల్ఆర్ఎస్ పరిష్కార వేదిక అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఏఈవోల సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

జహీరాబాద్, అక్టోబర్ 23: డిజిటల్ క్రాప్ చేపట్టబోమని చెప్పిన వ్యవసాయ విస్తరణ అధికారులను సస్పెండ్ చేయడం సరికాదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం జహీరాబాద్ నియోజకవర్గం నుంచి ప్రత్యేక వాహనంలో చలో హైదరాబాద్ కమిషనరేట్‌కు తరలివెళ్లారు. ప్రభుత్వం డిజిటల్ సర్వేను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఏఈవోల సస్పెన్షన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం నాయకులు ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, రేణుక, సంపత్, వినోద్‌కుమార్, రమేశ్‌పాటిల్, సన్నిరెడ్డి పాల్గొన్నారు.


హైదరాబాద్ కమిషనరేట్‌కు తరలివెళ్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు

పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలి

అందోల్, అక్టోబర్ 23: పెండింగ్‌లో ఉన్న డీఏలు వెంటనే చెల్లించడంతోపాటు విద్యారంగానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రాంచందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్‌పటేల్ అన్నారు. బుధవారం అందోల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన డీఏలు వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుండా, ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం అందోల్, వట్‌పల్లి మండలాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సాయిలుచారీ, రిత్విన్‌రెడ్డి, సర్వరాజ్, దేవీసింగ్, కృష్ణ, సంజీవ్‌రెడ్డి, అజీమ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

హిందూ సంఘాల బంద్ ప్రశాంతం

నారాయణఖేడ్, అక్టోబర్ 23: ఆలయాలు, దేవతా విగ్రహాలపై జరుగుతున్న వరుస దాడులను ఖండిస్తూ బుధవారం నారాయణఖేడ్‌లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. పట్టణంలోని దుకాణాలు, హోటళ్లు, ఇతర వాణిజ్య, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. అనంతరం ఆయా హిందూ సంఘాల బాధ్యులు మంగల్‌పేట్ దుర్గామాత ఆలయం నుంచి రాజీవ్‌చౌక్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. రాజీవ్‌చౌక్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు.


నారాయణఖేడ్: నిరసన తెలుపుతున్న నాయకులు

జహీరాబాద్‌లో..

జహీరాబాద్, అక్టోబర్ 23: హిందూ ఆలయాల్లో విగ్రహాలను ధ్వంసం చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ జహీరాబాద్ పట్టణంలో హిందూ సంఘాల నాయకులు, సభ్యులు, ప్రజలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాన రహదారి గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. హిందూ ఆలయాల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. హిందూ సంఘాల నాయకులు పట్టణంలోని పలు వార్డుల మీదుగా చేపట్టిన నిరసన ర్యాలీలో పలు చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

జహీరాబాద్‌లో హిందూ సంఘాల భారీ ర్యాలీ

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మనూరు, అక్టోబర్ 23: విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మనూరు మండల పరిధిలోని పుల్‌కుర్తి కస్తుర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

సిర్గాపూర్ ప్రత్యేకాధికారిగా డీఈఓ

సిర్గాపూర్, అక్టోబర్ 23: సిర్గాపూర్ మండల ప్రత్యేక అధికారిగా డీఈఓ వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రత్యేక అధికారి అనివార్యం కావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో బాధ్యాతలు చేపట్టారు. ఈ మేరకు ఎంపీడీఓ మల్హార్ నాయక్ మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి పురోగతిని వివరించారు.

నాణ్యమైన విద్య అందించాలి

నాగల్‌గిద్ద, అక్టోబర్ 23: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ముక్టాపూర్, నాగల్‌గిద్ద ప్రభుత్వ పాఠశాలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కేజీబీవీ పాఠశాల కోసం మండల కేంద్రంలోని అద్దె భవనాన్ని పరిశీలించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్, రవీందర్, తదితరులున్నారు.

కూలీలందరికీ పని కల్పించాలి

అందోల్, అక్టోబర్ 23: అర్హులైన కూలీలందరికి ఉపాధి పనులు కల్పించాలని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌మనోజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నేరడిగుంటలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఉపాధి కూలీలు, సంబంధిత అధికారులతో మాట్లాడారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో అశోక్, పంచాయతీ కార్యదర్శి స్వామి, నాయకులు మల్లప్ప, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై నిఘా

హత్నూర, అక్టోబర్ 23: సైబర్ మోసాలను అరికట్టేందుకు పోలీసుశాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని ఎస్పీ చెన్నూరి రూపేశ్ అన్నారు. బుధవారం సైబర్ నేరానికి గురై డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తికి అందులో సగం రికవరీ చేయడంతో పోలీసు అధికారులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మండలానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి నవీన్ 2022లో ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.30 లక్షలు పోగొట్టుకొని మోసపోయినట్లు గుర్తించి వెంటనే 1930కి ఫిర్యాదు చేయడంతో రూ.12.50 లక్షలు రికవరీ చేసినట్లు తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

అందోల్, అక్టోబర్ 23: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జోగిపేటలో వైద్య శిబిరం నిర్వహించినట్లు అధ్యక్షుడు అల్లె శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నివారణపై వైద్యురాలు శైలజ పరీక్షలు నిర్వహించి పలు జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మక్త జగన్‌మోహన్‌రెడ్డి, పోగ్రామ్ కోచైర్మన్ రాంబాబు, జోన్ చైర్మన్ రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పటాన్‌చెరు, అక్టోబర్ 23: తీవ్ర అస్వస్థతతో దవాఖానలో చికిత్స పొందుతున్న రాష్ట్ర కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శికి మేరా ఇండియా సోషల్ సర్వీస్ సంస్థ ఆర్థికసాయం చేసింది. బుధవారం రవికుమార్ చికిత్స పొందుతున్న అశోక్‌నగర్ మెడికోర్ దవాఖానకు ఇస్నాపూర్‌కు చెందిన మేరా ఇండియా సోషల్ సర్వీస్ సభ్యులు వెళ్లి పరామర్శించి రూ.15 వేలు అందించారు.

అనుమతి లేని ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌ల గుర్తింపు

హత్నూర, అక్టోబర్ 23: మండలంలోని పలుగ్రామాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు దౌల్తాబాద్ ప్రభుత్వ దవాఖాన వైద్యురాలు దివ్యజ్యోతి తెలిపారు. జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి సూచనల మేరకు మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ క్లినిక్‌ల వివరాలు సేకరించి నివేదికను జిల్లా వైద్యాధికారికి అందజేస్తామన్నారు. మండల కేంద్రమైన హత్నూర, దౌల్తాబాద్, కాసాల, రెడ్డి ఖానాపూర్, సిరిపుర, మల్కాపూర్, చందాపూర్, బోర్పట్ల, చింతల్‌చెరు తదితర గ్రామాల్లో మొత్తం 22 ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లు ఉన్నట్లు తెలిపారు.

NOTICE

SPECIAL MARRIAGE PETITION No.03/2022
IN THE COURT OF ADDI. DISTRICT AND SESSION JUDGE AT BARSHI DIST.- SOLAPUR IN MAHARASHTRA
NEXT DATE 20-11-2024

Mrs. Sade Marvel Paramjyoti
D/o. Paramjyoti Krupandam Sade
W/o. Rudra Kiran, Age:31 Years
Occup: Doctor, R/o. WME Church
Adarsh Nagar, Kurduwadi,
Tal. Madha, Dist. Solapur,
Maharashtra State. ...Petitioner
V/S
Mr. Rudra Sai Kiran,
S/o. Buchaiah Rudra, Age:36 Years,
Occup: Doctor, R/o. Flat No. 70,
Datta Nilayam, Sai Colony,
Beeramguda Village Ameenpur Mandal,
Sangareddy, Dist.502032
Telangana State ...Respondent

Petition U/s 10 (1), (2), of the Indian Divorce Act 2001.

To,
Mr. Rudra Sai Kiran,
S/o. Buchaiah Rudra, R/o. Flat No. 70,
Datta Nilayam, Sai Colony
Beeramguda Village
Ameenpur Mandal,
Sangareddy, Dist.502032
Telangana State ...Respondent

Where as Mrs. Sade Marvel Paramjyoti has instituted a marriage petition against you are hereby notice to appear in this Court in person on the dt.20-11-2024 at 11.00 O'clock in the forenoon, to answer the petition and you are directed to produce on the day all the documents upon which you intend to rely is support of your defence. Take notice that, in default of your appearance of the day before mentioned, the petition will be heard and determined in your absence. Given under my hand and Seal of the Court.
This dt. 04-10-2024.
//By Order//
Sd/- Superintendent
District Court, Barshi
Maharashtra

MNR RURAL PG COLLEGE OF EDUCATION
MNR Nagar, Medical College Campus, Narsapur Road, Sangareddy.

B.Ed. SPOT Admissions 28.10.2024 at 10.30 AM in the college
The following candidates who have been allotted seats by the Convener have not yet reported to the college. They should report on or before 28.10.2024 before 10.30 AM. If not the allotment will be treated as cancelled and seats including leftover, will be filled on the spot on 28.10.2024

RANK	HT. No	NAME	METHODOLOGY	ALLOTTED CATEGORY
826	2425401071	Shameem	Biological Sciences	REG_OPEN_OU_GEN
12551	2425401237	Narra Soumya	Mathematics	REG_SC_OU_FEMALE
19697	2425401099	Ayyavari Sowmya	Mathematics	REG_BCA_OU_GEN
20111	2415112094	Bellapuram Swarnalatha	Mathematics	REG_BCB_OU_FEMALE
20125	2415113110	Pasula Prathibha	Mathematics	REG_SC_OU_GEN
5288	2415401203	Chukkala Manasa	Physical Sciences	REG_OPEN_OU_GEN
19723	2425407101	Rathod Anil	Physical Sciences	REG_ST_OU_GEN
22995	2415401080	Begari Roja	Physical Sciences	REG_BCB_OU_FEMALE
17007	2425402148	Buchanelli Roshini	Social Studies	REG_SC_OU_FEMALE
20097	2425201116	Jangam Madhavi	Social Studies	REG_SC_OU_GEN
22883	2415402019	Shaik Sana Naz	Social Studies	REG_BCB_OU_GEN
26455	2425401086	Sigala Vennela	Social Studies	REG_BCD_OU_GEN
27717	2415401068	Stambam Prasanna	Social Studies	REG_BCC_UNR_GEN
28153	2415308116	Male Anusha	Social Studies	REG_ST_OU_FEMALE

Eligibility: Qualified in TS-EDCET 2024 Examination and not taken admission so far. All Original Certificates, TC and 1 Set of Photocopies should be handed over at the time of spot admission. Tuition Fee as fixed by the Govt., Special Fee and Processing Fee for the First Year as fixed should be paid in Full on the spot. If not admission will be given to the next merit candidate. **Spot admission candidates are not eligible for scholarship. Contact No. 9493548422.**